

డా॥ మిత్రా

# పులి గడ్డి మేసింది

చీల్చి చెండాడటంలో పేరుమోసిన పులి గడ్డి మేస్తోందని ఒక పుకారు లేచింది. చిల్లులమఱ్ఱి ఊరు అడివి నానుకొని వుంది. ఊరి మేకల్ని పశువుల్ని తినటం చాలక మనుషుల్ని ఎముకలతో సహా నమిలి మింగేసిన పులి యివ్వాళ గడ్డి మేస్తోందంటే ఆశ్చర్యంగానే వుంది.

''పులి వస్తోందంటే యిళ్ళలో దూరి తలుపులు బిగేసుకొని గడగడ వణికే రోజులే గదా; అసలు పులి పేరు చెబితేనే గుండె దడపట్టి చచ్చినవాళ్ళుకూడా వున్నారుగదా. మరి పులిప్పుడు గడ్డితినటమేమిటి'' అన్న వారు లేకపోలేదు.

''పులి గడ్డితినటమేమిటిరా కుక్కల కొడకా : పులెప్పుడూ గడ్డితినదు. గడ్డితింటే పులేగాదు. పులిగుణం రక్తం తాగటమే. చస్తున్నా గడ్డితింటుందేంట్రా ?'' అన్నాడు చింతల సూరయ్య.

''సూరయ్య మావా, నీ బుద్ధి పోనిచ్చావు కాదు. నీ పాత అపనమ్మకాలు ఇంకా మారనట్టుంది. కాలం చాలా చాలా మారిపోయింది. పులేంది, దాని అవ్వకూడా యిక గడ్డి కరవాల్సిందే'' అన్నాడు రామయ్య.

''వారోరోరోరే పిచ్చినాకొడకల్లారా ! తెలివిలేని చింపిరిగాడిదల్లారా ! ఈ ఆలోచనేందో, ఈ ఆలోచనకింద దాచుకున్న ఆశేందో నాకర్థంకావటంలేదు గాని నువ్వు కంపల పక్కదాన్ని మేయమంటే మేస్తావురా ? రావిగాడు కాదు, మనిషన్నవాడెవడూ చెయ్యడు. ఎందుకనీ నువ్వు మనిషివి కాబట్టి పంది చేసేపని చేయవు. తోటి మనుషుల్లాగా అన్నం కూర తింటావుగాని, పంది లాగా కంపలమీదికి పోవు. నెత్తురు జుర్రుకోటానికే పులి బతుకుద్ది. అది బతకటానికి నెత్తురు కావాలి గాని గడ్డి గాసం కాదురా గంగడోలు అల్లుడూ'' అన్నాడు సూరయ్య.

'ఏమోలే మావా ! నీకెట్టా జెప్పాలో

నాకర్థం గావటంలా. నీవింకా పాతకాలాన్ని బట్టుకొని ఊగులాడుతున్నావు. కాలం చాలా మారిపోయింది. నామాట అబద్ధమైతే ఊళ్ళో వాళ్ళ నెవళ్ళనయినా అడుగు. సాయానా వాళ్ళకళ్ళతో వాళ్ళు చూచి పులి గడ్డి మేస్తోం దని చెపుతున్నారు. పెత్తెక్షంగా చూసింది కూడా అబద్ధమేనంటావా. ఏందో నీ మైకం నీది'' అన్నాడు రామయ్యా.

రామయ్యా మాటలకు సూరయ్యాకు కోపం మిక్కుటమై, "నీ యమ్మ, నీ యాలి, నీ యక్క......'' అని రామయ్యా పద్నాలుగు తరాల ఆడోళ్ళను పవిత్రం చేయటానికి దండకం ఎత్తుకుంటుండగానే పులి రచ్చ రాయికాడికి రానే వచ్చింది. పులెనక ఊరి జనంకూడా నడిచివస్తున్నారు. ఎంత చోద్యం! ఏమి చోద్యం! కలియుగానికి కాలం చెల్లక పోదుగదా! మళ్ళా కురతయుగం ఆరంభం కాలేదుగదా! సత్తె హరిశ్చంద్రుడు మళ్ళా పులిరూపంలో పుట్టటంలేదుగదా! పులి మేక వొకచోట గడ్డితిని ఒకమ్మపాలు తాగి బతుకు తాయా! రామయ్యా ఆలోచనలు ఈ లోకంలో లేవు.

పులిగారికి జై!

గడ్డితినే మహాపులిగారికిజై!

జేజేలు కొట్టాడు రామయ్యా. కేకలేసే రామయ్యాను పట్టుకొని చెంపలు వాయిద్దా మనుకున్నాడు సూరయ్యా. యింతలో పులి అందరికీ నమస్కరించటం మొదలుపెట్టింది. పులికిగూడా మనుషుల అలవాట్లు, మర్యాదలు అబ్బినై ఏమిటా అని జనం ఆశ్చర్యపో తుంటే, రామయ్యా ముందుకొచ్చి పులికాళ్ళు కడిగి పచ్చిగడ్డిని పలహారంగా ముందుం చాడు. కసాపసా మొదటి మూడు పరకలు నమిలిందోలేదో సూరయ్యా నవ్వటాన్నిచూసి మీసాలు దువ్వుకుంది. ఏదో చెప్పబోయినట్టు గొంతు విప్పింది.

''ఆహాహా' ఎంత మధురంగా కూసింది! అంబా అని ఆలాపించినట్లుంది! రుగ్వేదం గానం చేస్తున్నట్లుంది కానీ వేరేమీకాదు సుమీ'' అన్నాడు రామయ్యా.

సూరయ్యా మాత్రం ''ఒరేయ్ ఎర్రినా కొడకల్లారా! ఎందుకురా అట్ట దానిముందు కెగబడిపోతున్నారు? దాని అరుపులో గాంభ్రీంపులేం తగ్గలేదురా కాకపోతే కేక తీరు మార్చింది. కూ తొ క టే రా. ఒరే రాంవిగా! నువ్వు బొత్తిగా అర్ధయితంలో బడిపోయావురా. పులికాళ్ళు కడగటమేంది. పులికి గడ్డి అందించటమేంది! యిదేమైనా సర్వోదయమా ఏంది!'' అన్నాడు

పులి కళ్ళెర్రచేస్తోందని సూరయ్యా గ్రహించాడు. కాని అంతలోనే పులి కళ్ళ ల్లోంచి నీళ్ళు రాలినై. అదిచూచి రామయ్యా ''చూశావా సూరయ్యా మావా! నీవన్న మాటలకు పులెంత బాధపడుతున్నాదో. అవి కళ్ళ నీళ్ళుకావు పులి హృదయం కరిగి కంట్లోగుండా ప్రవాహం కట్టిందనుకో. ఇంకా ఈ ధర్మపులిని పాతపులిగానే చూస్తున్నారు. పూర్వం పులిగారు ఎన్నో హింసలు చేశారని మీరనుమానిస్తున్నారు కాని హింసెందుకు చేశారో ఆలోచించండి. దుర్మార్గుల్ని, దుష్టుల్ని ఆకలి, ఆకలి, అని అల్లర్లు లేపే అలగా నాయాళ్ళని అణచటానికి, ధర్మం నాలుగుపాదాలా నడిపించటానికి పచ్చినెత్తురు పాచిముఖంతోనే తాగాల్సివచ్చింది. ఇదంతా తెలియక మనం గోరకలి గోరకలి అని బాధ పడిపోయాం. ఈ ధర్మహింసలో చాల మంది ఇతర జనానికి కూడా గాట్లు, కండలు చీల్చుకుపోవటం, ఎముక లిరగటం జరిగినై.

హిప్పీ ఇలాఅన్నాడు, ''ఈ గొడవంతా నాకు తెలియదుగాని, నేను మాత్రం బౌద్ధాన్ని, తూర్పుదేశాల మతాన్ని నమ్ముతాను. నన్నడిగితే అసలు బుద్ధుడు నిజమైన హిప్పీ. ఈ సూటి ప్రపంచాన్ని (Straight world) వదిలిపెట్టి భిక్షుకుడిగా మారాడు. ఆయన 'నిర్వాణోపదేశాలు' పరమ సత్యాలని, ధూపదీప మంత్రాదులు మనిషిని అంతర్ముఖుణ్ని చేస్తాయని నేను నమ్ముతాను''.

''నువ్వు జుట్టు ఎందుకంత పొడుగ్గా అసహ్యంగా పెంచుతున్నావన్న ప్రశ్నకు మరో హిప్పీ 'ఇది ప్రకృతి సహజం. జుట్టు అలానే పెరుగుతుంది. నేనేమైనా కత్తెరతో పుట్టానా ఏమిటి? అంటూ దురుసుగా మాట్లాడాడు


* * *

ఈ ఇంటర్వ్యూలో కొన్ని ముఖ్యమైన విషయాలు మనం గమనించవచ్చు. ఆధునిక విజ్ఞానశాస్త్రం అంతరిక్షానికి చొచ్చుకుపోతున్న మనిషిలో ''ప్రేమ'' కన్పించటం లేదు. సమాజం వెర్రితలలు వేస్తూ 'బూటక' (Hypocracy) మయమయిందనే చెప్పాలి తలిదండ్రుల ప్రేమకు నోచుకోలేనితనం, వియత్నాం లాంటి వినాశకర యుద్ధాలు- దగాకోరు మతం, సాంప్రదాయాలు— గృహస్థమైన వైరుధ్యాలు- విసుగు (Boredom)- వీటితో కల్గిన వైరాగ్యం చాలామందిని హిప్పీలుగా, మత్తుభాయీలుగా మారుస్తున్నాయి.

పోతే-రెండోరకం హిప్పీలున్నారు. వీళ్ళు కేవలం స్వార్థపరులు, అసలు హిప్పీల్ని, వాళ్ళ ఫ్రీలౌవ్ ధోరణుల్నిచూచి, తమ కామ దాహం తీర్చుకోవడంకోసం, ఆనందాన్ని, వింతవింత అనుభవాల్ని పొందడం కోసం తామే తలిదండ్రుల్ని వదిలి ఖుషీగా గడపటానికి వచ్చేవాళ్ళు.

మూడోరకం వాళ్ళున్నారు. వీళ్ళు మరీ ద్రోహులు. అమాయకుల జీవితాన్ని నాశనం

*గంజాయి తాగడం హిప్పీలలోనేకాదు, దే ప్రజానీకంలో కూడా విపరీతంగా ఉంది*



చేయటం, బ్లాక్ మెయిల్ చేయటం, మత్తు మందుల్ని సరఫరా చేసి తమ ఖజానాలు నింపుకోవడం వీళ్ళ వృత్తి.

హిప్పీలు చాలామంది బౌద్ధాన్ని, హైందవ సాంప్రదాయాన్ని అనుసరిస్తారు. మూఢ నమ్మకం, ఆధ్యాత్మిక తత్వం, పీడ లేక క్షుద్ర దేవతల ఆరాధన (Pagamism) వీళ్ళ అభిమతం—కానీ షాన్ఫ్రాన్సిస్కోలోని వందల మంది హిప్పీలు ఇప్పటికీ సూర్యనమస్కారాలు చేస్తుంటారు. LSD, నిర్వాణాన్ని సర్వాంతర జ్ఞానాన్ని (Cosmic consiousness) ఇస్తుందని వీళ్ళ నమ్మకం. చాలా మందికి న్యూమరాలజీ, ESP, హస్తసాముద్రికం, జ్యోతిష్యం, జాతకం లాంటివి మహా ఇష్టం. కొంతమంది చేతబడిని సాధన చేస్తుంటారు. శనిదేవత (Satan) ని పూజిస్తారు. ముఖ్యంగా హైటో ఏష్బరి జిల్లాలో.

సాధారణంగా హిప్పీలు మహాఋషి మహాయోగినీ, స్వామి ఏ. సి. భక్తి వేదాంతనీ పూజిస్తారు. వీళ్ళ ఉపదేశాల్ని అనుసరిస్తుంటారు.

సినిమాల్లో, మందిరాల్లో, మఠాల్లో చూస్తే, ఈ హిప్పీలందరు మార్జువానా లేక LSD తాగి గుంపులు గుంపులుగా చేరి గురూపదేశాలు (?) వింటూటారు ఏవో పైలోకాలకు తేలిపోతున్నట్లు, వింత వింత అనుభూతులు పొందుతున్నట్లు మనకు కనిపిస్తారు. రజనీష్ యోగి ఆశ్రమంలో, హరేకృష్ణ చైతన్య సమాజంలో ఈ హిప్పీలు మత్తు మందు సేవించి అరడుగుల ఎత్తున చిందులువేస్తూ, పట్టీలు కొడుతూ, తప్పట్లు తాళాల మధ్య కేరింతలు కొడుతూ "భక్తి పారవశ్య" మనే ముసుగులో నెట్టుకుపోతుంటారు. మూకలుగా ఆడా మగ భక్తులందరూ కలసి తమ సర్వాంగాల్ని నానారకాలుగా కదిలిస్తూ 'భజన్' అనే పేరుతో మత్తు మైకాన్ని అనుభవిస్తుంటారు. మనదేశంలో 'కోవాలం' లాంటి సముద్ర తీరాల్లో యోగాభ్యాసమనే పేరుతో అర్ధ నగ్నంగా యువతీయువకులు ఒళ్ళు తెలియకుండా దొర్లుతూ వుండడం కనిపిస్తుంది.

"మార్జువానా అనేది హిప్పీ ఉద్యమాన్ని కలిసి కట్టుగా ఉంచటానికి తోడ్పడే ఒక లింకు బంక లాంటిది. LSD ని సేవించటం ఆధ్యాత్మిక తాదాత్మ్యాన్ని, ఆత్మ శాంతిని కలిగించే పవిత్రమైన ఓ మత సంబంధమైన పండుగ" అంటాడు డా॥ ల్యూయిస్ జె వెస్ట్.

LSD కి అలవాటుపడ్డ వాళ్ళు మానసికమైన నిరుత్సాహం, మతిభ్రమించటం, తిరుగుబాటుతనం లాంటి వాటికి క్రమంగా గురౌతుంటాడు ఉదాహరణకు LSD సేవించిన ఒక వ్యక్తి దారి మధ్యలో నిలిచి తనకు కనిపించిన కార్లతో (అవి బొమ్మ అనుకొని) ఆడుకుంటూ ప్రమాదానికి గురై మరణించాడు. మరో వ్యక్తి తన బట్టల్ని చించుకొని, దిగంబరంగా నడి వీధుల్లో "నేను ఏసు ప్రభువుని. మీ రక్షకుణ్ణి" అంటూ అరుస్తూ పోయాడు. మరో వ్యక్తి దిగంబరంగా చెట్టెక్కి చందమామను చూస్తూ గాండ్రించటం మొదలు పెట్టాడు.

మన భారతదేశంలో ఈ మత్తు మందుల వాడకానికి గొప్ప గొప్ప వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు, ఉద్యోగస్థులైన స్త్రీలు, పురుషులు ముఖ్యంగా యువతీ యువకులు, కళాకారులు ధనిక వర్గానికిసంబంధించిన విద్యార్థి విద్యార్థినులు, సినిమా నటీనటులు అలవాటు పడినట్లు తెలుస్తోంది.

అదంతా మన శ్రేయస్సు కోసమే పులిగారు చేశారు అందుకే ప్రజల్లోకి వచ్చి పులిగారు తన ధర్మహింస మంచిదని చెప్పటానికి వచ్చారు. కాని యీ విషయంలో మీ కొక్క ముఖ్య విషయం గుర్తుచేయదలచుకున్నాను. పులిగారు గత కాలంలో ఎంతమందిని పొట్ట బెట్టుకున్నా చండప్రచండంగా చీల్చి చెండాడినా, నోట్లోకి వచ్చిన రక్తాన్ని ఉమ్మేసిందే కాని మింగలేదనే పులి అసలు ధర్మాన్ని మీకు మనవి చేస్తున్నాను.'' అన్నాడు రామయ్య.

రామయ్య మాటలు విని జనం పులిచేసిన పాతగాయాల్ని తడువుకున్నారు. అయినా రామయ్య మనవిచేసుకుంటూ పోయాడు-

''మీరు ధర్మపులిని గురించి భయపడవద్దని, మీ పిల్లా మేకలు, మీ యిళ్ళూ గొడ్లు మీ పెళ్ళాం, లంజలూ, మీ ధాన్యం పురులూ అందరూ యధేచ్ఛగా బయట పడుకోవాలని మనవి యికనుంచి యిళ్ళలో పడుకోకూడదని విజ్ఞప్తి. అలా నమ్మమని ప్రాధేయపడటానికే పులిగారు వచ్చారు''.

చిల్లులమర్రి ఊరి అదృష్టమనాలో అడవికి దాపులో వుండటాన అన్ని విడ్డూరాలు ఆ ఊరిమీదుగానే పోతున్నయ్యనాలో, మరుసటి రోజున తెల్లవారేసరికి చిరతపులి, ఎలుగ్గొడ్డు, తోడేలు, నక్క కుక్క కలిసి ఊళ్ళో రచ్చరాయికాడ ఉమ్మడి కూతవేసినై.

పాత కాలంలో దివాళా తీసిన జమిందారు జగన్మండల రావుగారు, పండిత పరంధామయ్యగారు యీ క్రూరజంతువు వెంబడి నిలబడి ''పులి గడ్డి తినటం అబద్ధం. పులి రక్తాన్నే తాగుతుంది. కాని యీ చిరుత పులి, యీ ఎలుగ్గొడ్డు, యీ తోడేలు, యీ నక్క, యీ కుక్క అసలు ఆహారమే తినటం మానేసి ఉత్త మట్టి తిని బతుకుతామంటున్నాయి. నిజం నమ్మండి. పూర్వం వీరు జనాన్ని చీల్చుకు తిన్నారు. అవి బుద్ధి లేని రోజులు, అలా చేసినందుకు క్షమించండి. యిప్పుడు బుద్ధి తెచ్చుకున్నారు. పులి చేస్తున్న ఘోరకలిని, మోసాన్ని బట్టబయలు చేయటానికి యీ క్రూర జంతువులు సాధువులై, సన్యాసులై, ధర్మపరాయణకారులై, బతికినంతకాలమిక బతకమని, ఉన్నకాలాన్ని ధర్మానికి, ప్రజాసేవకు వినియోగించాలని, పులి బాధల్ని, భయాల్ని ప్రజలనుండి పోగొట్టాలని నడుం కట్టారు. పరమ క్రూర జంతువులుగా పుట్టిన శ్రీ చిరుత పులిగారు, శ్రీ ఎలుగ్గొడ్డుగారు, శ్రీ తోడేలుగారు, శ్రీశ్రీశ్రీ నక్కగారు పులితో కలిసి వేటాడలేకపోయినా, కొన్ని సందర్భాల్లో అచ్చం పులిలాగానే పచ్చి మాంసాన్ని తిన్న ఉదంతాలున్నాయ్. అయితే గుర్తుంచుకోవాల్సిందేమిటంటే పులిలాగు వీరు జనాన్ని ఒక్కసారి క్రూరంగా మింగలేదు. మీకు పారిపోవటానికి అవకాశమిచ్చిన తరువాతనే మిమ్మల్ని నమిలి ఉండొచ్చు. యిలాంటి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని వేటలో ప్రవేశపెట్టటం నేరంగా పులిగారు భావించి, రెచ్చిపోయి వీరిని చంపటానికి ప్రయత్నించేసి విఫలులయ్యారు. అందుకని మేమనేదొక్కటే పులిని నమ్మొద్దు. అది గడ్డితిని బతుకుతానని చెప్పటం అబద్ధం. ఒకవేళ గడ్డితిన్నా మీ పశువులకుంచిన గడ్డి హరించిపోతుంది. అందుకే యీ మృగధర్మ పరాయణశీలురు బాగా ఆలోచించి అసలు ఏఆహారమూ తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. పాడు పొట్ట కోసం యింత మట్టి తింటే సరిపోతుందనే

(31వ పేజీ చూడండి)